ATP_1_2_3_4_PAGES_22-12-2025_page 1 ATP (3).qxd 12/22/2025 4:42 AM Page 3



www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
అనంతపురము జిల్లా / శ్రీ సత్యసాయి జిల్లా

# పిల్లలకు పోలియో టీకా వేసిన ఎమ్మెల్యే అష్మిత్ రెడ్డి



**తాడిపత్రి, డిసెంబర్21.అక్షర టైమ్స్:-** రెండు చుక్కల పోలియో టీకా వేయించి మీ చిన్నారుల నిండు జీవితాన్ని కాపాడండి అని తాడిపత్రి ఎమ్మెల్యే జెసి అష్మిత్ అన్నారు. ఆదివారం పోలియో చుక్కల కార్యక్రమంలో పాల్గొన్నారు. 5 సంవత్సరాలలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కల వేయించాలన్నారు పోలియో రహిత సమాజాన్ని స్థాపించడంలో ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలన్నారు. పోలియో రహిత సమాజం కోసం నిరంతరం శ్రమిస్తున్న ఏ ఎన్ఎం లను, ఆశ వర్కర్లకు, అంగన్వాడీ టీచర్లను, ఆయాలను అభినందించారు. ఈ కార్ర్యమంలో టీడీపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కదిరిలో పల్స్ పోలియోకు ఘనారంభం చిన్నారులకు పోలియో

# చుక్కలు వేసిన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్





**కదిరి,డిసెంబర్21.అక్షర టైమ్స్:-** పోలియో వ్యాధి నిర్మూలణానికి దేశవ్యాప్తంగా నిర్వహించబడుతున్న పల్స్ పోలియో కార్యక్రమంలో కదిరి పట్టణంలోని సింహకోట వీధి చంద్రమోహన్ ప్రాథమిక పాఠశాలలో ప్రత్యేకంగా పాల్గొన్నారు కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ఈ సందర్భంగా చిన్నారులకు మొదటి పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్పర్సన్ దిల్షాద్ ఉన్నీసా,, జనసేన ఇంచార్జి బైరవ ప్రసాద్, పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, నాయకులు బహుద్దీన్,మున్సిపల్ వైస్ ఛైర్మన్ రాజశేఖర్ ఆచారి, వార్డు కౌన్సిలర్ ఓం ప్రకాష్, వార్డు ఇంచార్జీ అతహర్ తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.పల్స్ పోలియో కార్యక్రమం ద్వారా 0 నుంచి 5 సంవత్సరాల చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం ద్వారా ఈ వ్యాధి పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి సంవత్సరం రెండుసార్లు ఈ అభియాన్‌ను నిర్వహిస్తున్నాయి. కదిరి మండలంలో ఈ రోజు మొత్తం 150 మంది ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది పాల్గొని సుమారు 5 వేల చిన్నారులకు చుక్కలు వేస్తారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు పాల్గొనడం స్థానిక ప్రజల్లో ఉత్సాహాన్ని రేకెత్తించింది.కార్యక్రమంలో మాట్లాడిన శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్

"పోలియో వంటి వ్యాధుల నిర్మూలణం మన అందరి బాధ్యత. ప్రభుత్వం అందించిన ఉచిత చుక్కల కార్యక్రమంలో అందరూ పాల్గొని మా చిన్నారుల భవిష్యత్తును కాపాడుకోవాలి. కదిరి పట్టణంలో ఇలాంటి కార్యక్రమాలు విజయవంతం చేయడానికి మా కూటమి నాయకులు, కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది అందరూ కలిసి పనిచేస్తాము" అని తెలిపారు. అదే సమయంలో టీకాలు వేయించుకోవడం ద్వారా తల్లిదండ్రులు తమ పిల్లల ఆరోగ్యాన్ని రక్షించుకోవచ్చని, ఏమైనా సందేహాలు ఉంటే స్థానిక ఆరోగ్య కేంద్రాలకు సంప్రదించమని సూచించారు.మున్సిపల్ చైర్మన్ దిల్షాద్ ఉన్నీసా మాట్లాడుతూ, "కదిరి మున్సిపాలిటీ పరిధిలో ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి అన్ని ప్రమాణాలు పాటించాము. సింహకోట వీధి చంద్రమోహన్ పాఠశాల వంటి ప్రాథమిక పాఠశాలల్లో ఈ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా చిన్నారులు సులభంగా చేరుకోవచ్చు" అని పేర్కొన్నారు. జనసేన పార్టీ ఇంచార్జి భైరవ ప్రసాద్, వైస్ చైర్మన్ రాజశేఖర్ ఆచారి తదితరులు కూడా చిన్నారులకు చుక్కలు వేస్తూ ప్రోత్సాహం ఇచ్చారు.కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ఓం ప్రకాష్, వార్డు ఇంచార్జీ అతహర్, బహుద్దీన్, కూటమి కార్యకర్తలు, స్థానిక పంచాయతీ సభ్యులు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, తల్లిదండ్రులు మొత్తం 200 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు కళాసౌగాధ్యం చేసి కార్యక్రమాన్ని సమృద్ధిగా మార్చారు. కదిరి మండలం వైద్యాధికారి కార్యాలయం ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తోంది.పల్స్ పోలియో కార్యక్రమం ద్వారా భారతదేశం పోలియో రహిత దేశంగా మారినట్టు తెలుస్తోంది. 2014 తర్వాత దేశంలో ఒక్క పోలియో కేసూ నమోదు కాలేదు. కానీ ఈ అభియాన్‌ను కొనసాగించడం ద్వారా ఈ విజయాన్ని కాపాడుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. కదిరి ప్రాంతంలో ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి స్థానిక నాయకుల, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వీఆర్ రామిరెడ్డి ఆధ్వర్యంలోమాజీ ముఖ్యమంత్రి

# వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**తాడిపత్రి,డిసెంబర్21.అక్షర టైమ్స్:-** తాడిపత్రి మాజీ వైసిపి సమన్వయ కర్త విఆర్ రామిరెడ్డి తన కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 53వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్యన కేక్ కట్ చేసి ఆదివారం సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా విఆర్ రామిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు పుట్టుకతోనే మహార్జాతకులు అన్నారు. మహార్జాతకులకు కష్టాలు ఉంటాయి కానీ అసాధ్యమంటూ ఏమీ ఉండదన్నారు.ఆయనకు అధికారం ఉన్న లేకపోయినా ప్రజల్లో ఆయనకు చరిస్మా ఏ మాత్రం తగ్గదన్నారు. ఆయన పుట్టిన రోజు సంధర్భంగా 130 మందికి యూనిఫాంలు పంపిణీ చేశారు.





# కళ్యాణదుర్గంలో ఘనంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

### కేక్ కట్ చేసిన మాజీ ఎంపీ తలారి రంగయ్య

### పట్టణ అధ్యక్షులు ఈడిగ సుదీర్

**కళ్యాణదుర్గం,డిసెంబర్21.అక్షర టైమ్స్:-** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు స్థానిక కళ్యాణదుర్గం నియోజకవర్గంలో వైభవంగా జరిగాయి. స్థానిక వైస్సార్సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా తలారి రంగయ్య మాట్లాడుతూ వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాయని, పేదల జీవితాల్లో వెలుగులు నింపాయని ఆయన గుర్తు చేశారు.

జగనన్న ప్రవేశపెట్టిన నవరత్నాలు, విద్యా, వైద్య రంగాల్లో తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పులు చరిత్రలో నిలిచిపోతాయి. జన హృదయ నేతగా ఆయన అందించిన సేవలు ఎప్పటికీ చిరస్మరణీయం. ఆయన మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారు," అని తలారి రంగయ్య పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ మండలాల కన్వీనర్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జగన్ మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యకర్తల సందడితో పార్టీ కార్యాలయం కోలాహలంగా మారింది.






# తాడిమర్రిలో పల్స్ పోలియో విజయవంతం

**తాడిమర్రి,డిసెంబర్21.అక్షర టైమ్స్:-** తాడిమర్రి మండలంలో పల్స్ పోలియో ప్రోగ్రామ్ విజయవంతమైనట్లు వైద్యాధికారి డాక్టర్ హరిత తెలిపారు మండల వ్యాప్తంగా పల్స్ పోలియో చుక్కలను ఉత్సాహంగా తల్లిదండ్రులు తమ పిల్లలకు వేయించినట్లు డాక్టర్ తెలిపారు. 2813మందికి గాను 2654మంది పిల్ల లకుపోలియో చుక్కలు వేయించామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు పాల్గొన్న వారందరికీ డాక్టర్ హరిత కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా చేపట్టినటువంటి పల్స్ పోలియో చుక్కలు కార్యక్రమంలో భాగంగా నిడిగల్లు గ్రామం గ్రామ ఆరోగ్య కేంద్రం నందు నిర్వహించినటువంటి పోలియో చుక్కలు వేసే కార్యక్రమంలో పాల్గొన్నటువంటి భారతీయ జనతా పార్టీ తాడిమర్రి మండలం అధ్యక్షుడు దేవర రామ్మోహన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5 సంవత్సరాల లోపు చిన్నారులందరికీ రెండు పోలియో చుక్కలు వేయించడం వలన అంగవైకల్యం లేని బాల్యం అందమైన జీవితం చిన్నారుల హక్కు అని పోలియో చుక్కలు వేయించడం వలన ఆరోగ్యకరమైన చిన్నారులకు భవిష్యత్తును అందించిన వారము అవుతామన్నరు.కావున తప్పని సరిగా ప్రతి ఒక్క చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలని చెప్పడం జరిగినది ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ వెంకట నాయుడు,జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ చెంచుగొల్ల రామాంజనేయులు దాసరి రామాంజనేయులు ఆరువేటి గంగాధర్, నాగేంద్ర అంగన్వాడి టీచర్లు ఆశ వర్కర్ మరియు హాస్పిటల్స్ సిబ్బంది తో కలిసి పాల్గొనడం జరిగినది



# తలుపుల మండలంలో పండుగలా మారిన వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

**కదిరి,డిసెంబర్21.అక్షర టైమ్స్:-** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 53వ జన్మదిన వేడుకలు పండుగ వాతావరణంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బి.ఎస్. మక్బూల్ అధ్యక్షతన, మండల కన్వీనర్ డి.కె. బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం వైఎస్సార్సీపి కార్యకర్తల అభిమానాలతో కలిసి ఘనంగా జరిగింది.వైఎస్సార్సీపి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తలుపుల మండల కన్వీనర్ డి.కె. బాబు ఆఫీస్ వద్ద సమావేశమైనారు. అక్కడి నుంచి ర్యాలీగా స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి చేరుకుని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు.ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు అత్తార్ చాంద్ బాషా, రాష్ట్ర కార్యదర్శి పూల శ్రీనివాసులు రెడ్డి, రాష్ట్ర పీఏసి సభ్యులు ఎస్.ఎం.డి. ఇస్మాయిల్, రాష్ట్ర ఆర్గనైజేషన్ కార్యదర్శి వజ్ర భాస్కర్ రెడ్డి, శ్రీ సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి. ప్రణీత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎంపీపీలు, జడ్పిటిసిలు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసిలు, సర్పంచులు, మాజీ సింగిల్ విండో సర్పంచులు, వార్డు మెంబర్లు, పంచాయితీ కమిటీల అధ్యక్షులు, పంచాయితీల అనుబంధ విభాగాల అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు





# లయన్స్ క్లబ్ ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

**కంటి చూపు లేకుంటే జీవితం అంధకారమే**



**పామిడి,డిసెంబర్21.అక్షర టైమ్స్:-** పామిడి పట్టణంలోని స్థానిక భావసార క్షత్రియ కళ్యాణ మండపం నందుఆదివారం పామిడి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్ల మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మరియు ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు , శంకర కంటి ఆసుపత్రి ( బెంగుళూరు ) కంటి వైద్య నిపుణులు డాక్టర్ అంజలి ,జిల్లా చైర్ పర్సన్స్ డాక్టర్ తిరుపతి నాయుడు మాట్లాడుతూ కంటి సంరక్షణ కొరకు ముందు జాగ్రత్తలు మరియు నివారణ చర్యలు గురించి తెలియజేసారు. బ్యాక్టీరియా, వైరస్,ఫంగస్, సూక్ష్మ క్రిముల నుండి కళ్ళను రక్షించుకోవాలని తెలియజేశారు. కళ్ళు మన శరీరంలో చాలా సున్నితమైన అవయవాలు వాటిని చాలా జాగ్రత్తగా సంరక్షించుకోవాలన్నారు.పామిడి లయన్స్ క్లబ్ అధ్యక్షులు కమిత్కర్ రఘువీర్, ప్రధాన కార్యదర్శి పట్రా శ్రీనివాసులు, జిల్లా చైర్ పర్సన్ జయరాంరావు,శిక్షావలి మాట్లాడుతూ కళు ్ళ మానవునికి దేవుడిచ్చిన అత్యంత బహుమతి అని అన్నారు. ఈ అందమైన ప్రపంచాన్ని చూపించే అవయవాలు కళ్ళు అన్నారు. కంటి చూపు బాగుంటే ఎవరి పనులు వారే చూసుకోగలరని వ్యాఖ్యానించారు. కంటి వైద్య నిపుణులు డాక్టర్ అంజలి కంటి వైద్య శిబిరానికి వచ్చిన 120 మందిని పరీక్షించి అందులో 40 మందిని కంటి ఆపరేషన్ కు రెఫర్ చేశారు. ఈ శిబిరానికి వచ్చిన వారికి రఘువీరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పర్యావరణ రక్షణ కొరకు ప్రజలకు మొక్కలను పంపిణీ చేయడం జరిగినది .ఈ వైద్య శిబిరం నందు మానవ హక్కుల కమిషన్,పర్యావరణ

పరిరక్షణ దక్షణ భారత సెక్రటరీ ఆవుల ప్రసాద్, లయన్స్ క్లబ్ జిల్లా చైర్ పర్సన్స్ డాక్టర్ మురలీకృష్ణ డాక్టర్ శాంతి ప్రియ , క్లబ్ నిర్వాహకుడు ఆర్.ఎం.పి వైద్యులు గంగ శేఖర్, ఉప కార్యదర్శి ముందే శిక్షావలి మార్కెటింగ్ చైర్ పర్సన్ తూర్పింటి ప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పట్రా నరేష్ కుమార్, సర్వీస్ చైర్ పర్సన్ మహేష్, డైరెక్టర్స్ పత్ర రాకేష్, అమర్నాథ్ రెడ్డి, అంజి నాయక్,శంకర కంటి ఆసుపత్రి ఆర్గనైజింగ్ మేనేజర్ శివ, శంకర హాస్పిటల్ సిబ్బంది మరియు లక్ష్మీ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.





## గుమ్మగట్ట పీహెచ్‌సీ కేంద్రంలో విజయవంతంగా పల్స్ పోలియో కార్యక్రమం

**పిల్లల భవిష్యత్తుకు భద్రత పల్స్ పోలియో : ఎన్.డాక్టర్ రమేష్**

**గుమ్మగట్ట,డిసెంబర్21.అక్షర టైమ్స్:-** పోలియోను పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమం గుమ్మగట్ట మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెడ్‌క్వార్టర్‌లో ఆదివారం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ఎన్. రమేష్ ఆధ్వర్యంలో విస్తృతంగా నిర్వ హించారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రార ంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని, ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భాగంగా 0 నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించేందుకు వైద్య సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రతి గ్రామంలో పిల్లలు ఎవరూ మిగలకుండా పోలియో చుక్కలు అంది ంచడమే లక్ష్యంగా సిబ్బంది పనిచేశారు. వైద్యులు మాట్లాడుతూ, పోలియో నివారణకు పల్స్ పోలి యో టీకా ఎంతో కీలకమని, ప్రతి తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం వర లక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పీ అనూష, ఆశా వర్కర్లు మల్ల మ్మ, వేదవతి, అంగన్వాడీ సిబ్బంది మంజుల, సుశీలతో పాటు ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## ఘనంగా నిర్వహించిన జగన్ జన్మదిన వేడుకలు

**పామిడి,డిసెంబర్21.అక్షర టైమ్స్:-** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, జనహృదయనేత వై.యస్.జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా పామిడి పట్టణంలో వైస్సార్ విగ్రహం దగ్గర జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ పెమ్మక చెన్నకేశవ రెడ్డి ఆధ్వర్యంలో జగన్మోహన్ రెడ్డి గారి 53వ జన్మదిన వేడుకలు ఘనంగా రంగరంగా వైభవంగా జరిగినాయి. ముందుగా వైస్సార్ విగ్రహనికి పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసి, పార్టీ కార్యకర్తలు మరియు నాయకులు, అభిమానుల మధ్యలో పామిడి చెన్నకేశవరెడ్డి చేతుల మీదుగా కేక్ కటింగ్ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో పామిడి టౌన్ కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి, రూరల్ కన్వీనర్ రామకృష్ణ నాయక్, మాజీ వైఎస్ఆర్సిపి టౌన్ కన్వీనర్ బొల్లు వెంకటరామిరెడ్డి, వైఎస్ఆర్సిపి జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి పామిడి సూరి, మరియుపామిడి మండల సర్పంచ్ లు, పోరం అధ్యక్షుడు, మూలి నాగేశ్వర్ రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి, అనుంపల్లి నారాయణస్వామి, నరసింహ, రామ్మోహన్ రెడ్డి,దామోదర్ రెడ్డి, నీలూరు రమణారెడ్డి, రామరాజుపల్లి ముత్యాల రెడ్డి,మండల ఉపాధ్యక్షులు హరినాథ్ రెడ్డి, టౌన్ ఉపాధ్యక్షులు, తుల్లాభాయ్, శివరాథోడ్, చల్లుద్దీన్, టౌను ప్రధాన కార్యదర్శులు, సుధాకర, బాలకృష్ణ, ఈభూది కాశీం, నీలకంఠారెడ్డి, ఎద్దులపల్లి శివారెడ్డి, మెకానిక్ రామాంజి, మధుగౌడ్, సాలెహ,రజాక్ , అన్వర్, బాబాసాబ్, పర్యాద ఖాన్, బిబిఎస్ ఆసిఫ్, రుక్మాన్,అందా, దేవరపల్లి శ్రీను, యూత్ లీడర్ వినోద్ కుమార్, మహేష్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, ఓబులాపురం ఓబులేసు, నక్క ఓబులేసు, మండల బీసీ అధ్యక్షుడు నాగేష్ యాదవ్, మండల సోషల్ మీడియా ఉమేష్, సాయి,రాజు, శైలు, జాకీర్, అఖిల్, కరీముల్లా, నూర్, గౌస్ మోదిన్, మమ్మద్, నవీన్, అన్వేష్, కిరణ్, భరత్, శివయ్య, ఓబులేసు, రమేష్, పండు, గొల్లశివయాదవ్,సూరి,నవీన్, ఆది, బెస్త వెంకట్రాముడు, చిరు, సోమశేఖర్ రెడ్డి, సత్యనారాయణ, నాగార్జున, కొత్తపల్లి అనిల్ కుమార్ రెడ్డి,సునీల్ రెడ్డి, పార్వతీశ్వర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి,దామోదర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, సూర్యనారాయణరెడ్డి, ఖాదర్ పేట,రామ్మోహన్ రెడ్డి, నాగేంద్ర, సురేష్ ,శీనా, బోర్ల పుల్లయ్య, రామంజి, సొరకాయల పేట, రామిరెడ్డి, నాగేష్ యాదవ్ రంగనాయకులు రంగం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## పాస్టర్‌కు వస్త్రాలు పంపిణీ ఈటె స్వామిదాసు

**అనంతపురం,డిసెంబర్21.అక్షర టైమ్స్:-** క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని టీడీపీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాసు ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా డిస్టిక్ పాస్టర్స్ వెల్ఫేర్ సొసైటీ వారికి, నార్పల మండల పాస్టర్స్ కు, అనంతపురం రూరల్ పాస్టర్స్ కు, రాయలసీమ పాస్టర్స్ అసోసియేషన్ వారికి ఇవ్వడం జరిగింది. ఈటె స్వామిదాసు మాట్లాడుతూ.. ముఖ్య మంత్రి వర్యులు చంద్రబాబు క్రైస్తవులకు, సబ్సిడీ లోన్స్, జెరూసలేం యాత్ర సబ్సిడీ, చర్చి నిర్మాణాలకు నిధులు ఇస్తున్నాడని తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు ముఖ్య మంత్రి చంద్రబాబు వర్తింప చేస్తారని తెలిపారు. ఈ బట్టలు స్పాన్సర్ చేసిన ఉమర్, దహించు అగ్ని అధినేత థామస్, మధు రాయల్, లైఫ్ మినిస్ట్రీస్ వారు అందించారని తెలిపారు. పాస్టర్స్ కు పాస్టర్ అమ్మలకు దాదాపుగా 250 మందికి ఇవ్వడం జరిగిందని చెప్పారు.



## తాడిమర్రి ఘనంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**తాడిమర్రి,డిసెంబర్21.అక్షర టైమ్స్:-** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం ఆయన అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తాడిమర్రి బస్టాండ్ లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై కేక్ నుంచి కేక్ కట్ చేయించారు ఈ కార్యక్రమంలో మాజీ డీసీఎంఎస్ చైర్మన్ చంద్ర శేఖర్ రెడ్డి. వై.యస్ అభిమానులు పాల్గొన్నారు





## పెరవలి గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ సింగనమల మండల కన్వీనర్ గోరంట్ల మారుతి నాయుడు

**శింగనమల,ల డిసెంబర్21.అక్షర టైమ్స్:-** సింగనమల మండలం పరిధిలోని పెరవలి గ్రామంలో జరిగిన పల్స్ పోలియో కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ సింగనమల మండల కన్వీనర్ గోరంట్ల మారుతి నాయుడు పెరవలిసర్పంచ్ రాజులో పల్స్ పోలియో కార్యక్రమంహాజరయ్యారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పల్స్ పోలియో కార్యక్రమం డిసెంబర్ 21న నిర్వహించడం గొప్ప విషయమని ఐదు సంవత్సరాలలోపు పిల్లలు ప్రతి ఒక్కరూ రెండు పోలియే చుక్కలు వేయించాలని ఇది ప్రతి ఒక్కరి యొక్క కర్తవ్యమని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు అంగన్వాడి టీచర్లు ఆశా వర్కర్లు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు



## కణేకల్‌లో ఘనంగా మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**కణేకల్,డిసెంబర్21.అక్షర టైమ్స్:-** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 53 %శీఎ%వ జన్మదిన వేడుకలను కణేకల్ పట్టణంలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. స్థానిక కణేకల్ బస్టాండ్ వద్ద రాయదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి వైఎస్ జగన్‌కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో అమలైన పలు అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను పార్టీ నాయకులు గుర్తు చేసుకున్నారు. అనంతరం మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై వ్యతిరేకత మొదలైందని, చంద్రబాబు మాయమాటలు నమ్మినందుకు ప్రజలే ఇప్పుడు బాధపడుతున్నారని అన్నారు.వైఎస్ జగన్ ప్రభుత్వాన్ని కోల్పోయినందుకు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, మళ్లీ వైఎస్ జగన్ ప్రభుత్వమే రాబోతుందని, మంచి రోజులు త్వరలోనే వస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.జన్మదిన వేడుకల్లో భాగంగా రాయదుర్గంలోని శ్రీ వాసవి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో కణేకల్ మండల కన్వీనర్ బ్రహ్మయ్య, సోషల్ మీడియా ఇన్‌చార్జి శివయ్య, బ్రహ్మసముద్రం భాషతో పాటు పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మండల కన్వీనర్లు, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.



## ఎర్రగుంట పిహెచ్‌సిలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం 98 శాతం లక్ష్యసాధన

కనేకల్,డిసెంబర్21.అక్షర టైమ్స్:- కనేకల్ మండల పరిధిలోని ఎర్రగుంట గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. డాక్టర్ మల్లేశ్వరి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా మొత్తం 28 పోలియో బూత్‌లు ఏర్పాటు చేసి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. పీహెచ్‌సీ పరిధిలో 4286 మంది పిల్లలకు లక్ష్యంగా నిర్దేశించగా, 4193 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరిగిందని అధికారులు తెలిపారు. దీంతో దాదాపు 98 శాతం లక్ష్యాన్ని సాధించినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మల్లేశ్వరి ,మెడికల్ ఆఫీసర్లు, ఆశా వర్కర్లు, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.



## పిల్లలకు పోలియో టీకా వేసిన డాక్టర్ సుధాకర్

**పామిడి,డిసెంబర్21.అక్షర టైమ్స్:-** రెండు చుక్కల పోలియో టీకా వేయించి మీ చిన్నారుల నిండు జీవితాన్ని కాపాడండి అని వైద్యాధికారి సుధాకర్ అన్నారు. ఆదివారం పోలియో చుక్కల కార్యక్రమంలో పాల్గొన్నారు. 5 సంవత్సరాలలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కల వేయించాలన్నారు. పోలియో రహిత సమాజాన్ని స్థాపించడంలో ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. పోలియో రహిత సమాజం కోసం నిరంతరం శ్రమిస్తున్న ఏ ఎన్ఎం లను, ఆశ వర్కర్లకు, అంగన్వాడీ టీచర్లను, ఆయాలను అభినందించారు. ఈ కార్ర్యమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ATP_1_2_3_4_PAGES_22-12-2025_page 1 ATP (3).qxd 12/22/2025 4:42 AM Page 5







# కదిరిలో ఉత్సాహంగా ఉల్లాసంగా ఉపాధ్యాయుల క్రీడోత్సవ సంబరాలు

- సిమ్స్ ఎండీ నిసార్ యాసిన్ ఖాన్ సేవాభావానికి ప్రశంసలు
- కదిరిలో ఘనంగా నిర్వహించిన ఉపాధ్యాయ క్రీడా పోటీలు
- ఉపాధ్యాయుల మానసిక ఉల్లాసానికి క్రీడలే మార్గం



**కదిరి,డిసెంబర్21.అక్షర టైమ్స్:-**
కదిరి పట్టణంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో ఉపాధ్యాయుల కోసం నిర్వహించిన క్రీడా పోటీలు ఉత్సాహంగా, ఉల్లాసంగా సాగాయి. కదిరి ప్రాంతంలోని 10 మండలాల పురుష మరియు మహిళా ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని క్రీడా స్ఫూర్తిని చాటారు. ఈ కార్యక్రమానికి యుటిఎఫ్ జిల్లా కోశాధికారి డి. శ్రీనివాసులు అధ్యక్షతన జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు మల్లికార్జున ఆహ్వానం పలికారు.

### సిమ్స్ ఎండీ నిసార్ యాసిన్ ఖాన్ సేవాభావానికి అభినందనలు

ఈ క్రీడోత్సవాలకు సంపూర్ణ సహకారం అందించిన బి. నిసార్ యాసిన్ ఖాన్, స్విమ్స్ హాస్పిటల్ ఎండీ, ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ఘనంగా నిలిపారు.
ఉపాధ్యాయులు నిత్యం విద్యారంగ బాధ్యతలతో మానసిక ఒత్తిడికి గురవుతుంటారని, అలాంటి సందర్భాల్లో ఇలాంటి క్రీడా కార్యక్రమాలు వారికి ఉల్లాసాన్ని, కొత్త ఉత్సాహాన్ని ఇస్తాయని నిసార్ యాసిన్ ఖాన్ పేర్కొన్నారు. ఉపాధ్యాయులు రెట్టింపు ఉత్సాహంతో తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలనే లక్ష్యంతోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. క్రీడా పోటీల అనంతరం ఉపాధ్యాయులందరికీ మధ్యాహ్న భోజన వసతి ఏర్పాటు చేసి తన సేవాభావాన్ని చాటుకున్నారు.

### విశిష్ట అతిథుల సందేశాలు

ఈ కార్యక్రమంలోకదిరి మండల విద్యాశాఖ అధికారి చెన్నకృష్ణ, ఒడిసి మండల విద్యాశాఖ అధికారి రమణ,ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుల అసోసియేషన్ నాయకులు షఫీ, హరిప్రసాద్ పాల్గొని మాట్లాడారు.
ఉపాధ్యాయుల శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం విద్యార్థుల భవిష్యత్తుపై సానుకూల ప్రభావం చూపుతుందని పేర్కొంటూ, ఇలాంటి కార్యక్రమాలకు ముందుకొచ్చిన నిసార్ యాసిన్ ఖాన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### తాహీర్ వలి పాత్ర కార్యక్రమానికి దిశానిర్దేశం

యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి తాహీర్ వలి ఈ కార్యక్రమం విజయవంతానికి కీలక పాత్ర పోషించారు. ఉపాధ్యాయ సంఘాల సమన్వయం, క్రీడా పోటీల నిర్వహణలో ఆయన చూపిన చొరవ ప్రశంసనీయమని పలువురు నేతలు పేర్కొన్నారు. ఉపాధ్యాయుల సంక్షేమమే లక్ష్యంగా యుటిఎఫ్ నిరంతరం పనిచేస్తుందని తాహీర్ వలి తెలిపారు.

### పురుష ఉపాధ్యాయుల వాలీబాల్ పోటీలు

పురుష ఉపాధ్యాయుల కోసం నిర్వహించిన వాలీబాల్ పోటీలలో 10 జట్లు పోటీ పడ్డాయి. తలపుల మరియు నంబులపూలకుంట జట్లు ఫైనల్‌కు చేరాయి. ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్ మ్యాచ్‌లో నంబులపూలకుంట జట్టు విజయం సాధించింది.

### మహిళా ఉపాధ్యాయుల క్రీడా పోటీలు ఉత్సాహభరితం

మహిళా ఉపాధ్యాయుల కోసం నిర్వహించిన టెన్నికాయిట్, షటిల్ పోటీలు అందరినీ ఆకట్టుకున్నాయి.

### విజేతలకు ట్రోఫీల ప్రదానం

విజేతలు, రన్నర్స్‌కు సిమ్స్ హాస్పిటల్ ఎండీ నిసార్ యాసిన్ ఖాన్ గారు మరియు బి. మైనుద్దీన్ ట్రోఫీలను ప్రదానం చేశారు. విజేతల ఆనందోత్సాహాలు కార్యక్రమానికి మరింత శోభనిచ్చాయి. చివరిగా నల్లచెరువు ప్రధానకార్యదర్శి రవివర్ధన్ రెడ్డి వందనం సమర్పణ తో కార్యక్రమం ముగిసింది .విస్తృతంగా పాల్గొన్న ఉపాధ్యాయులు,నాయకులు ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు తాహీర్ వలి, మల్లికార్జున, అజం భాష, సునీల్, మధుసూదన్, ఖాజా మొహిద్దీన్, నజీర్, రెడ్డప్ప, బాబ్జాన్, ప్రసాద్, హారున్, బాబా ఫకృద్దీన్, శంకర్ నాయక్, నాగశేషు, బిట్ర శ్రీనివాసులుతో పాటు యశోద, సుజాత, అనురాధ, లలిత, లక్ష్మీరాజ్యం, సంధ్య తదితర ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

**టెన్నికాయిట్ సింగిల్స్**
విన్నర్: సుజాత
రన్నర్: మహేశ్వరి

**టెన్నికాయిట్ డబుల్స్**
విన్నర్స్: సుజాత, సృజన
రన్నర్స్: సీతారత్నం, శ్యామల

**షటిల్ సింగిల్స్**
విన్నర్: లక్ష్మీరాజ్యం
రన్నర్: మహేశ్వరి

**షటిల్ డబుల్స్**
విన్నర్స్: లక్ష్మీరాజ్యం, శ్రీవాణి
రన్నర్స్: అనురాధ, లలితమ్మ

మొత్తంగా ఈ ఉపాధ్యాయుల క్రీడోత్సవం సేవాభావానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది. ముఖ్యంగా సిమ్స్ ఎండీ నిసార్ యాసిన్ ఖాన్ సహకారం తాహీర్ వలి నాయకత్వం ఈ కార్యక్రమానికి ప్రధాన బలం అయ్యాయి. ఉపాధ్యాయుల జీవితాల్లో ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని పాల్గొన్నవారు ఆకాంక్ష వ్యక్తం చేశారు.



## పోలియో రహిత సమాజమే మన లక్ష్యం కావాలి

**రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు**
**సోమలదొడ్డిలో పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న సునీత**
**శ్రీ అశ్వర్థనారాయణస్వామి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారంలో ఎమ్మెల్యే**
**ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని సూచ**

**ధర్మవరం,డిసెంబర్21.అక్షర టైమ్స్:-**
పోలియో రహిత సమాజమే మన లక్ష్యం కావాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు నిచ్చారు. అనంతపురం రూరల్ మండలం పరిధిలోని సోమలదొడ్డి గ్రామంలో ఆదివారం జరిగిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. పిల్లలకు ఆమె స్వయంగా పోలియో చుక్కలు వేశారు. గ్రామంలో ఎంత మంది చిన్నారులు ఉన్నారు.. ఎన్ని డోసుల డ్రాప్స్ అందుబాటులో ఉన్నాయన్నది ఆరా తీశారు. 0 నుంచి 5 సంవత్సరాల లోపల వయసు గల పిల్లలకు పోలియో చుక్కలు కచ్చితంగా వేయించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత సూచించారు. పిల్లల తల్లులకు పిల్లల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. వైద్య సిబ్బందికి కూడా తల్లి బిడ్డల ఆరోగ్యం గురించి గ్రామాలలో అవగాహన తీసుకురావాలని సూచించారు. ఇవాళ ఏదైనా కారణంతో పోలియో చుక్కలు వేయంచుకోని వారి వివరాలు సేకరించాలని.. రేపు, ఎల్లుండి వంద శాతం పూర్తయ్యేలా చూడాలన్నారు.
ఈ కార్యక్రమం అనంతరం సోమలదొడ్డిలోని శ్రీ అశ్వర్థనారాయణ స్వామి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్నారు. ముందుగా స్వామి వారిని దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తర్వాత ఆలయ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కమిటీ సభ్యులందరూ ఆలయ అభివృద్ధి కోసం తోడ్పడాలని ఇక్కడున్న ఆలయానికి ఉన్న ఆస్తులను పరిరక్షించాలన్నారు. కల్యాణమండపం ఏర్పాటుపై దృష్టి సారించాలని.. ఇందుకు తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఆలయ అభివృద్ధిపై ఒక ప్రణాళిక తయారు చేయాలని ఆలయ కార్యనిర్వాహణ అధికారికి సూచించారు.



## ధర్మవరం ఆసుపత్రిలో పోలియో ఆదివారం

- ధర్మవరంలో పోలియో చుక్కల కార్యక్రమం విజయవంతం
- ధర్మవరం ఏరియా ఆసుపత్రిలో హరీష్ బాబు చేతుల మీదుగా పోలియో చుక్కలు

**ధర్మవరం,డిసెంబర్21.అక్షర టైమ్స్:-**
పోలియో నిర్మూలనే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పోలియో ఆదివారం కార్యక్రమం ఆదివారం ఉదయం ధర్మవరం పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు పాల్గొని, ఆసుపత్రికి వచ్చిన జననం నుండి 5 సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు పోలియో చుక్కలు స్వయంగా వేశారు. ఆయన మాట్లాడుతూ, పిల్లల భవిష్యత్తు ఆరోగ్యంగా ఉండాలంటే పోలియో వంటి ప్రాణాంతక వ్యాధుల నుండి రక్షణ ఎంతో అవసరమని తెలిపారు.
ప్రతి తల్లి%-%తండ్రి తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. పోలియో నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొంటూ, ఒక్క పిల్లవాడు కూడా పోలియో చుక్కలు మిస్ కాకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. జననం నుండి ఐదు సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి రెండు చుక్కల పోలియో ఔషధం అందించడం ద్వారా దేశాన్ని పోలియో రహితంగా నిలిపే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని హరీష్ బాబు తెలిపారు.
ఈ కార్యక్రమంలో వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, పాల్గొన్నారు.



## మున్సిపాలిటీ పరిధిలో ఘనంగా 'పల్స్ పోలియో' కార్యక్రమంలో పాల్గొన్న

**ఆర్డీఓ వసంత బాబు**
**మున్సిపల్ చైర్మన్ తలారి గౌతమి సోము శేఖర్**

**కళ్యాణదుర్గం,డిసెంబర్21.అక్షర టైమ్స్:-**
లరాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమం స్థానిక శాసనసభ్యులు గౌరవనీయులు అమిలినేని సురేంద్రబాబు ఆదేశాల మేరకు మున్సిపాలిటీ పరిధిలోని చౌడమ్మ దేవాలయ ఆవరణంలో పోలియో దినం కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్డీవో (ఆర్ డి ఓ) వసంతబాబు మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి శ్రీ గౌతమి సోమశేఖర్ మరియు మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్ చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బిక్కి గోవిందప్ప 16వ వార్డ్ కౌన్సిలర్ అచ్చువల్లి అనిత తిప్పేస్వామి డాక్టర్ పూజారి రాజేష్ మరియు 17వ వార్డు ఇంచార్జ్ బసవరాజు పాల్గొన్నారు. వైద్య మరియు శిశు సంక్షేమ శాఖల అధికారులైన సీడీపీఓ లక్ష్మీ ప్రసన్న, హెల్త్ డిపార్ట్‌మెంట్ ప్రతినిధులు అమృత వర్షిని, కళావతి గార్ల పర్యవేక్షణలో సిబ్బంది సేవలు అందించారు ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు పెనకలపేట వెంకటేశులు, ఎర్రగుడి వెంకటేశులు, అగ్రహారం ప్రకాష్, డీలర్ మోహన్ లతో పాటు ఏ ఎన్ ఎమ్ లు, అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. వార్డు ప్రజలు పెద్ద ఎత్తున తమ పిల్లలతో తరలివచ్చి ఈ పోలియో కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. స్థానిక ఆర్ డి టీ ఆసుపత్రి నందు డాక్టర్ రవీంద్ర, ఝాన్సి, సిబ్బంది ఆధ్వర్యంలో సుమారుగా పోలియో చుక్కలు వేసారు

## తూకలు, కొలతలలో తేడా వస్తే ప్యాకేజీ యాక్ట్

**పామిడి,డిసెంబర్21.అక్షర టైమ్స్:-**
స్థానిక పామిడి పట్టణంలో బీసీసీ రోడ్డుకు ఇరువైపులా షాపులో కాయకూరల దోపుడు బండ్లు వ్యాపారస్తుల తూనికలు కొలతలను సంబంధిత శాఖ ఇన్స్పెక్టర్ శంకర ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యాపారస్తులతో మాట్లాడుతూ తూనికలు కొలతలలో తేడా వచ్చినా,ఉల్లంఘిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొంటామని గుంతకల్ డివిజన్ లీగల్ మెట్రోలజీ అధికారి శంకర్ హెచ్చరించారు. జాతీయ వినియోగ దారుల వారోత్సవాల సందర్భంగా పామిడి లోని గ్రంథాలయం ముందు బి సి సి రోడ్డుపై వినియోగ దారులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. రహదారి పై వెళ్తున్న వినియోగ దారులు తీసుకెళ్తున్న కూరగాయలు, పళ్ళను,తూకం వేసి పరిశీలించారు. సరిగా ఉన్నదా, లేదా అని పరిశీలించారు. సమీపంలో ఉన్న కూరగాయల దుకాణాలలో తూకపు రాళ్లు, కాటలను పరిశీలించారు. ఇలాగే కిరాణా షాపులో గుడ్డల షాపులో కూడా తనిఖీ చేస్తే బాగుంటుందని ఈ షాపులలో పల్లెటూరు అమాయక ప్రజలను మోసం చేస్తున్నారని ఆ షాపులలో తరచూ ఇన్స్పెక్టర్ శంకర బృందం తనిఖీ చేయాలని ప్రజలు కోరారు.





## బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు

**పెద్దవడుగూరు, డిసెంబర్21.అక్షర టైమ్స్:-**
మండల కేంద్రమైన పెద్దవడుగూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న గణపతి రాఘవేంద్ర బాలుడు శనివారం ఇంటర్వెల్ సమయంలో ఉదయం 10.45 గంటలకు పాఠశాల నుండి చెప్పాపెట్టకుండా వెళ్లిపోయాడు. అనంతరం మధ్యాహ్నం హాస్టల్‌కు కూడా చేరుకోకపోవడంతో హాస్టల్ వార్డెన్ సంజీవ రాయుడు విషయాన్ని బాలుడి తల్లిదండ్రులకు తెలియజేశారు. బాలుడి తల్లి లలిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు శనివారం రాత్రి 8.00 గంటలకు పెద్దవడుగూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఈ మేరకు పెద్దవడుగూరు ఎస్ఐ పి.వై. ఆంజనేయులు సిబ్బందితో కలిసి గుత్తి, పెద్దవడుగూరు పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు.గాలింపు చర్యలలో భాగంగా... ఆదివారం ఉదయం పెద్దవడగూరు గంగమ్మ గుడి పరిసర ప్రాంతాల్లో బాలుడిని సురక్షితంగా గుర్తించి, అనంతరం అతడిని తల్లిదండ్రులకు అప్పగించారు. పోలీసుల తక్షణ చర్యలతో వెతికి పట్టుకుని అప్పజెప్పడంతో తల్లిదండ్రులు మరియు ప్రధానోపాధ్యాయులు ఏవి సుధాకర్ బాబు కృతజ్ఞతలు తెలియజేసారు

## ముదిగుబ్బలో హిందూ ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు

**సామాజిక సమరసత, కుటుంబ విలువలపై అవగాహన**

**ముదిగుబ్బ,డిసెంబర్21.అక్షర టైమ్స్:-**
సత్య సాయి జిల్లా ముదిగుబ్బ మండల కేంద్రంలో హిందూ సమాజ ఐక్యత, సంస్కృతి పరిరక్షణ లక్ష్యంగా హిందూ ఆత్మీయ సమ్మేళనంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా, హిందూ బంధువుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ సమ్మేళనానికి ప్రధాన వక్తగా దేవేంద్ర జి హాజరై ఆయన మాట్లాడుతూ, ఆర్ఎస్ఎస్ ప్రతిపాదించిన పంచ పరివర్తన (సామాజిక సమరసత, కుటుంబ ప్రబోధనం, పర్యావరణ పరిరక్షణ, స్వదేశీ ఆచరణ, పౌర కర్తవ్య భావన) అంశాల ప్రాధాన్యతను వివరించారు. పంచ పరివర్తనను ప్రతి హిందువు తన దైనందిన జీవితంలో అమలు చేస్తే సమాజంలో సానుకూల మార్పు వస్తుందని ఆయన అన్నారు. హిందూ సమాజం ఐక్యంగా నిలబడి ధర్మం, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో హిందూ జాగరణ మంచ్ అఖిల భారతీయ సహ సంయోజక్ పాల్గొని హిందూ జాగరణ ఉద్యమం ప్రాధాన్యతను వివరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా మాధవి , బాలయోగి భాస్కరనంద స్వామి ఆశీర్వచనాలు అందించారు. స్వామీజీ మాట్లాడుతూ ఆధ్యాత్మికత, నైతిక విలువలే సమాజానికి పునాదని పేర్కొన్నారు. సమ్మేళనం సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు, నృత్య ప్రదర్శనలు, అలాగే యోగా ప్రదర్శనలు నిర్వహించారు. యోగ ద్వారా శారీరక-మానసిక ఆరోగ్యం పెంపొందుతుందని, ప్రతి ఒక్కరూ నిత్య జీవితంలో యోగాను అలవాటు చేసుకోవాలని వక్తలు సూచించారు. ఈ కార్యక్రమాలు హాజరైన వారిని విశేషంగా ఆకట్టుకున్నాయి.
ఈ హిందూ ఆత్మీయ సమ్మేళనంలో స్థానిక నాయకులు, వివిధ హిందూ సంఘాల ప్రతినిధులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. హిందూ సమాజం ఐక్యంగా ముందుకు సాగాలని, దేశ ధర్మ-సంస్కృతుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.




ATP_1_2_3_4_PAGES_22-12-2025_page 1 ATP (3).qxd 12/22/2025 4:43 AM Page 6






# పిల్లలకు పోలియో టీకా వేసిన ఎంపీపీ దాసరి సునీత

**బుక్కరాయసముద్రం, డిసెంబర్21.అక్షర టైమ్స్:-**
బుక్కరాయసముద్రం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాలలో పల్స్ పోలియో నిర్మూలన టీకాల కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంనకు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు దాసరి సునీత మొదటిగా పోలియో చుక్కలు చిన్నారికి వేసి ప్రారంభించారు భారతదేశాన్ని పోలియో రహిత దేశంగా ఉండాలనే సంకల్పంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృఢ సంకల్పంతో పనిచేస్తున్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకొని విజయవంతం చేస్తారని కోరుకుంటున్నాము ఈ కార్యక్రమాన్ని పరిశీలించడానికి రాష్ట్ర పరిశీలకులు డాక్టర్ హేమంత్ , జిల్లా ఇమ్యునైజేషన్ ఆఫీసర్ శశిభూషణ్ , ప్రోగ్రాం ఆఫీసర్ మరియు జిల్లా మలేరియా అధికారి ఓబులు, మరియు వైద్యాధికారి తెహరనీషా, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మోహన్ రావు, తదితర సూపర్వైజర్ లు, అందరూ పాల్గొన్నారు. రాష్ట్ర పరిశీలకులు హేమంత్ మాట్లాడుతూ ఏ ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు వేయకుండా ఉండకూడదని కచ్చితంగా ప్రతి ఒక్క చిన్నారికి ఈ టీకాలు వేయించి 100% కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు తర్వాత సిబ్బందితో మమేకమై బస్టాండ్ ఆవరణంలో ఏర్పాటు చేసిన ట్రాన్సిట్ పాయింట్ని సందర్శించారు అక్కడ పలు సూచనలు సలహాలు ఇచ్చి పరిశీలించారు. మొత్తం మండల పరిధిలో 4773 మంది చిన్నారులు ఉన్నారని అలాగే 40 పోలియో కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు , కాబట్టి ప్రతి ఒక్క చిన్నారి తల్లిదండ్రులు తప్పక వారి పిల్లల్ని పోలియో కేంద్రంలో తీసుకెళ్లి పోలియో చుక్కలు వేయించవలసిందిగా అందరికీ విజ్ఞప్తి చేశారు.

# మల్లేపల్లి గ్రామంలో సీసీ రోడ్డుపై గుంతలు వాటర్ పైప్ లీకేజీలతో ప్రజల ఇబ్బందులు



**ముదిగుబ్బ,డిసెంబర్21.అక్షర టైమ్స్:-**
సత్యసాయి జిల్లా, ముదిగుబ్బ మండలం మల్లేపల్లి గ్రామంలో మొబ్బు జీమాను నుండి సాయి బాబా గుడి వరకు ఉన్న ప్రధాన సీసీ రోడ్డు దుస్థితి స్థానికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోంది. గ్రామానికి ప్రధాన రహదారిగా ఉన్న ఈ సీసీ రోడ్డుపై అనేక చోట్ల గుంతలు ఏర్పడటంతో పాటు, పంచాయతీ వాటర్ పైప్ లైన్లు లీక్ కావడంతో రోడ్డుపై నిత్యం నీరు ప్రవహిస్తోంది. రోడ్డుపై నీరు నిల్వ ఉండటంతో మట్టితో కలిసి జారుడుగా మారి వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనాలు జారిపడే పరిస్థితులు ఏర్పడుతున్నాయని, పాదచారులు నడవలేని స్థితి నెలకొన్నదని చెబుతున్నారు. పాఠశాల పిల్లలు, వృద్ధులు, మహిళలు ఈ రోడ్డులో ప్రయాణించాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి కనిపిస్తోంది. పంచాయతీ నీటి సరఫరా పైప్ లైన్ల నుండి నిరంతరం నీరు కారడం వల్ల రోడ్డుకు మరింత నష్టం జరుగుతోందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఈ సమస్యపై పలుమార్లు గ్రామపంచాయతీ అధికారులకు తెలియజేసినా ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం చేపట్టలేదని ఆరోపిస్తున్నారు. నీటి లీకేజీల కారణంగా తాగునీరు వృథా అవుతుండటం కూడా ప్రజలను కలవరపెడుతోంది.గ్రామంలో అభివృద్ధి పనుల పేరుతో సీసీ రోడ్డు వేసినా, సరైన నిర్వహణ లేకపోవడంతో కొద్ది కాలంలోనే ఈ పరిస్థితి వచ్చిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే వాటర్ పైప్ లైన్ల లీకేజీలను సరిచేసి, రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చి రాకపోకలకు అనుకూలంగా మార్చాలని ప్రజలు సంబంధిత అధికారులను కోరుతున్నారు. ఇప్పటికైనా పంచాయతీ, మండల అధికారులు స్పందించి చర్యలు తీసుకోకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని మల్లేపల్లి గ్రామస్థులు హెచ్చరిస్తున్నారు.

# ప్రతి చిన్నారి పోలియో చుక్కలు తప్పక వేయించాలి



**పెద్దవడుగూరు,డిసెంబర్21.అక్షర టైమ్స్:-**
పోలియో రక్కసి నుండి చిన్నారులను కాపాడుదాం.. రెండు చుక్కలు చిన్నారి భవిష్యత్తు కు బాటలు వేస్తాయి%ా% చిన్నారులను అంగవైకల్యం నుండి రక్షిద్దామని డాక్టర్ పుష్పలత అన్నారు ఆదివారం మండల కేంద్రమైన పెద్దవడుగూరు లో ఆదివారం పోలియో చుక్కలు కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తూ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతి చిన్నారి పోలియో చుక్కలు తప్పనిసరిగా తీసుకోవాలని తల్లిదండ్రులకు డాక్టర్ పుష్పలత పిలుపునిచ్చారు.

# ఏపీటీఎఫ్ నూతన జిల్లా కార్యదర్శిగా కె.యంజరప్ప ఏకగ్రీవం



**రొళ్ళ,డిసెంబర్21.అక్షర టైమ్స్:-** మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు జీవశాస్త్రం ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న కె.యంజరప్ప ను ఆదివారం ఏకగ్రీవంగా నన్ను ఎన్నుకున్నారు అని ఏపీ టిఎఫ్ జిల్లా కార్యదర్శి కె.యంజరప్ప అన్నారు. ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ జిల్లా నూతన కార్యదర్శి కె. యంజరప్ప మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాడుతానని తనను జిల్లా కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర, జిల్లా ఏపీటీఎఫ్ నాయకులకు నూతన ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి కె. యంజరప్ప కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని అన్నారు. కె.యంజారప్పను నూతన జిల్లా కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు మండల ఎపిటిఎఫ్ నాయకులు సుధాకర్,ఆంజనేయులు, శ్రీనివాసులు, శ్రీనివాస్ రెడ్డి, చంద్రబాబు, నూతన ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి కె.యంజారప్పను అభినందించారు.

# సింగనమల మండలం తరిమిల దగ్గర రోడ్డు ప్రమాదం



**శింగనమల,డిసెంబర్21.అక్షర టైమ్స్:-**
అనంతపురం జిల్లా, సింగనమల మండలం, శ్రీశైలం నుండి తిరిగి నాయనవారిపల్లి స్వగ్రామానికి వెళుతూ తరిమెల గ్రామ సమీపాన కారు చెట్టుకు ఢీ కొనడంతో ఐదు మందికి తీవ్ర గాయాలైనట్లు సమాచారం సంఘటనకు గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

## అభిమాన జనసంద్రం మధ్య.. జీకే యువ సేనా ఆధ్వర్యంలో
# వైసీపీ అధినేత వైఎస్ జగన్ జన్మదిన వేడుకల కోలాహలం

**జికే అభిమాన సంఘం అధ్యక్షులు కొత్తూరు చదం వీరేష్ యాదవ్**

**కళ్యాణదుర్గం,డిశంబర్21.అక్షర టైమ్స్:-**
స్థానిక పట్టణములో ప్రముఖ పారిశ్రామికవేత్త బెస్తరపల్లి కృష్ణమూర్తి స్వగృహ స్థలములో జగన్ పుట్టినరోజు వేడుకలు ఆయన అభిమానుల మధ్య కొత్తూరు చదం వీరేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు, అతడు ప్రజల గుండెల్లో కొలువుదీరిన దేవుడు పేదల కళ్లల్లో వెలుగులు నింపిన ఆశల దీపం. ఆ జననేత, మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా కళ్యాణదుర్గం నియోజకవర్గం లో అభిమానం వెల్లు వెత్తింది అయన పుట్టినరోజు వేడుకలు నియోజకవర్గ ముద్దుబిడ్డ,స్థానిక నాయకుడు బెస్తరపల్లి జీకే కృష్ణమూర్తి యువ సేనా ఆధ్వర్యంలో పట్టణంలో ని స్థానిక ఎంపిడిఓ కార్యాలయం వెనుక భాగంలో ఆయన నూతన స్వగృహ నిర్మాణ స్థలం లో అభిమానుల మధ్య వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు ఒక పండుగను తలపించాయి.ప్రజల గుండె చప్పుడు – జగనన్న "మా నమ్మకం నువ్వే.. మా దేవుడు నువ్వేనయ్యా!" అంటూ ప్రజలు తమ అభిమానాన్ని చాటుకున్నారు. జగనన్న అంటే కేవలం ఒక నాయకుడు మాత్రమే కాదు, ప్రతి పేదవాడి ఇంటి సభ్యుడని ఈ వేడుకలు మరోసారి నిరూపించాయని అన్నారు. జగన్ అభిమానులు సమక్షంలో జీకే కృష్ణమూర్తి యువ సేనా సభ్యులు కేక్ కట్ చేసి, తమ ప్రియతమ నేతకు మనస్ఫూర్తిగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాలవెంకటాపురం మాజీ సర్పంచ్ నరసింహులు, కొత్తూరు వీరేష్ యాదవ్, దొడగట్ట సూరి యాదవ్, జగన్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు





# మరణించిన టీడీపీ నాయకుల కుటుంబాలకు అండగా ఉంటాం

- నేతల కుటుంబ సభ్యులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత భరోసా
- కనగానపల్లి మండలంలో పలు కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ
- కనగానపల్లి సచివాలయంలో పల్స్ పోలియో చుక్కలు వేసిన సునీత

**ధర్మవరం,డిసెంబర్21.అక్షర టైమ్స్:-**
పలు కారణాలతో మరణించిన టీడీపీ నాయకుల కుటుంబాలకు అండగా ఉంటామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత భరోసా ఇచ్చారు. కనగానపల్లి మండలంలో వివిధ కారణాలతో మరణించిన టీడీపీ నేతల కుటుంబ సభ్యుల ఇళ్లకు వెళ్లారు. గత వారంలో గుండెపోటుతో మరణించిన వజ్జల శివప్రసాద్ తో పాటు అనారోగ్యంతో మరణించిన సీనియర్ నాయకుడు ఆవుల ముత్యాలప్ప, విద్యుత్ షాక్ తో మరణించిన యువకుడు బిళ్లే వరుణ కుమార్ ఇళ్లకు వెళ్లారు. చనిపోయిన వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబసభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. నేతలు ఎలా చనిపోయారన్న విషయాలను తెలుసుకున్నారు. ఆధైర్య పడవద్దని పార్టీతో పాటు తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఏ అవసరం ఉన్నా.. తనను సంప్రదించాలన్నారు. అంతకముందు కనగానపల్లి మండల కేంద్రంలోని గ్రామ సచివాలయంలో పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్నారు. వైద్యులు, స్థానిక నాయకులతో కలసి పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. మండలంలో ఐదేళ్ల లోపు ప్రతి చిన్నారి పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించుకునేలా చూడాలని ఎమ్మెల్యే సునీత సూచించారు. వందశాతం నమోదు కావాలన్నారు. ఎవరైనా స్థానికంగా లేక పోలియో చుక్కలు వేయించుకోకపోతే.. ఏఎన్ఎంలు ఇళ్ల వద్దకు వెళ్లాలన్నారు. ఏపీలో ఒక్క పోలియో కేసు కూడా ఉండకూడదన్నదే ప్రభుత్వ లక్ష్యమని.. ఇందుకోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు.

# క్యాన్సర్ బాధితురాలికి నిత్యవసరాలు అందజేత



**అనంతపురం,డిసెంబర్21.అక్షర టైమ్స్:-**
నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్ పర్సన్ డాక్టర్ ఎస్.నిర్మలమురళి ఆధ్వర్యంలో ఓ క్యాన్సర్ బాధితురాలికి రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులను అందించారు. శ్రీ సత్యసాయి జిల్లా, ఎన్ పి కుంట మండలం గవకన్నపల్లి ప్రాంతానికి సావిత్రమ్మ గత ఏడాదిగా క్యాన్సర్ తో ఇబ్బంది పడుతూ కిమోతెరపిలో ఉన్నారు. వారి ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ సహాయాన్ని కోరారు. ట్రస్ట్ సభ్యులు అరుణ గారి పుట్టినరోజు సందర్భంగా వారి భర్త మలగవేలి లక్ష్మిరెడ్డి వారి కుటుంబ సభ్యులు పెద్దవడుగూరు గ్రామ వాస్తవ్యులు వారి సహకారంతో ఆదివారం అనంతపురంలోని ఆదర్శనగర్ పుట్టినిల్లు ఆశ్రమంలో సావిత్రమ్మకు రెండు నెలలకు సరిపడా 35 రకాల నిత్యవసర వస్తువులు, ఒక బియ్యం ప్యాకెట్ అందించారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ.. అవసరంలోనూ ఆపదలోన ఉన్న పేదలకు ప్రతి ఒక్కరూ సహాయం చేయాలని పిలుపునిచ్చారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇప్పటికే ఎంతోమంది పేద ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. మా సంకల్పం మీ అభివృద్ధి నినాదంతో ట్రస్ట్ సభ్యుల సహకారంతో చేస్తున్న సేవా కార్యక్రమాలకు దాతల సహకారం మరువలేనిదన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో మరింత మందికి సహాయం చేయడానికి నిత్యం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సావిత్రమ్మ కుమారుడు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## నీటి కుంటలో జారిపడి బాలుడు మృతి

**పెద్దవడుగూరు,డిసెంబర్21.అక్షర టైమ్స్:-**
నీటికుంటలో జారిపడి బాలుడు మృతి చెందిన సంఘటన ఆదివారం ఈ ఘటన పెద్దవడుగూరు మండలంలోని రావులుడికి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన తేజేశ్వర్ రెడ్డి (10) అనే బాలుడు ఆదివారం సెలవు దినం కావడంతో తన తల్లి పనిచేస్తున్న పత్తి చేను వద్దకు వెళ్లాడు. చేనులో ఆడుకుంటూ సమీపంలో ఉన్న నీటి కుంట వద్దకు వెళ్లాడు. ప్రమాదవశాత్తు కుంటలో జారిపడి ఊపిరాడక మృతి చెందాడు. కొడుకు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు విషాదంలో మునిగిపోయారు..



# సేవలోనూ జగనన్న సైనికులే ముందు

**కళ్యాణదుర్గంలో భారీ రక్తదాన శిబిరం • పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్య**

**కళ్యాణదుర్గం,డిశంబర్21.అక్షర టైమ్స్:-**
వైస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు కళ్యాణదుర్గంలో సేవా స్ఫూర్తితో నిర్వహించారు.స్థానిక వైస్సార్సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.భారీగా స్పందించిన వైసీపీ శ్రేణులు జగనన్న పై ఉన్న అభిమానాన్ని చాటుకుంటూ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు రక్తదానం చేయడానికి భారీగా తరలివచ్చారు.యువత ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేయడం విశేషం.సేకరించిన రక్తాన్ని ఆపదలో ఉన్న పేద రోగుల చికిత్స నిమిత్తం ఆర్డిటీ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్కు అందజేశారు జగనన్న ఆశయ సాధనే లక్ష్యం – తలారి రంగయ్య,ప్రజల కష్టాలను చూసి చలించే గుణం ఉన్న నాయకుడు జగన్ మోహన్ రెడ్డి.ఆయన పుట్టినరోజున ఇలాంటి రక్తదాన శిబిరాలు నిర్వహించడం ద్వారా ఎంతోమంది ప్రాణాలు కాపాడవచ్చని" తెలిపారు. జగనన్న ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ఆరోగ్య రంగంలో తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పులను ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైసీపీ ముఖ్య నాయకులు, వివిధ మండలాల కన్వీనర్లు, ఎంపీపీలు, జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచులు అనుబంధ విభాగాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు మరియు జగన్ అభిమానులు పాల్గొన్నారు.





# నేడు డప్పు కళాకారుల సంఘం జిల్లా మహాసభలు

**బుక్కరాయసముద్రం, డిసెంబర్20.అక్షర టైమ్స్:-**
బుక్కరాయసముద్రం గ్రామం మండల కేంద్రంలో ఎపి డప్పు కళాకారుల సంఘం అనంతపురం 3వ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి. ఈరోజు డప్పు కళాకారుల సంఘం మండల కమిటి మహాసభ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డప్పు కళాకారుల సంఘం అనంతపురం జిల్లా 3 వ మహాసభలకు ఎ పి డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి క్రాంతి కుమార్, కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప, డప్పు కళాకారుల సంఘం జిల్లా నాయకులు హాజరవుతారు. జిల్లా వ్యాప్తంగా 500 మంది కళాకారులు పాల్గొంటారు. స్థానిక గ్రామ పంచాయితీ ఆఫీస్ నుండి అంబేద్కర్ విగ్రహం వద్ద పూల మాల వేసిన అనంతరం మహాసభ ప్రతినిధుల సభ ( ఏ ఆర్ ఫంక్షన్ హాల్ నందు )జరుగును. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డప్పు కళాకారులు కొత్త గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పెన్షన్ 4000 వేల నుంచి 7000 కి పెంపు చేయాలని,ఆరోగ్య ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి,ఇంటి స్థలం, ఇల్లు,రెండు ఎకరాల సాగుభూమీ ఇవ్వాలి, బస్సు రైల్ల ప్రయాణం లో రాయితీ, తదితర సమస్యలపై చర్చించి పోరాటాలు చేయాలని మహాసభలు నిర్వహిస్తున్నారన్నారు.
ఈ కార్యక్రమంలో డప్పు కళాకారుల సంఘం జిల్లా కమిటీ నాయకులు ఆంజనేయులు డప్పు కళాకారుడు మండల నాయకుడు ఆర్ కొండన్న , ఎర్ర కొండప్ప, బాలప్ప, నాగరాజు, సుబ్రహ్మణ్యం, శ్రీరాములు, నాగేంద్ర, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు. సమస్యలపై ఉద్యమాన్ని పోరాటాలను నిర్వహించాలని మహాసభల జయప్రదం చేయాలి కోరుతున్నాము.

# కదిరి పట్టణంలో పల్స్ పోలియో కార్యక్రమానికి విస్తృత స్పందన

- ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాలతో విస్తృత ఏర్పాట్లు
- 13,వ వార్డులో రాష్ట్ర కార్యనిర్వాహన కార్యదర్శి పీట్ల రమణమ్మ చేతుల మీదుగా
- 20వ వార్డులో మాజీ కౌన్సిలర్ సాలంకి హనుమంతరావు చేతులు మీదుగా పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభం

**కదిరి,డిసెంబర్21.అక్షర టైమ్స్:-**
కదిరి పట్టణంలోని 13వ, 20వ వార్డుల పరిధిలో పల్స్ పోలియో ఆదివారం కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాల మేరకు ప్రజారోగ్య పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టారు.
13వ వార్డులో నిర్వహించిన పోలియో కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పీట్ల రమణమ్మ ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "పోలియో రహిత సమాజం సాధించాలంటే ప్రతి తల్లి%-%తండ్రి బాధ్యతగా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలి" అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు అయూబ్ ఖాన్ పాల్గొని, ప్రజల్లో అవగాహన కల్పిస్తూ ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలకు సహకరించాలని కోరారు.
అదే విధంగా, గౌరవ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాల మేరకు 20వ వార్డు పరిధిలోని అంగన్వాడీ సెంటర్లో పల్స్ పోలియో కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సాలంకి హనుమంతరావు పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పోలియో వంటి ప్రమాదకర వ్యాధులను పూర్తిగా నిర్మూలించడంలో ప్రభుత్వ కార్యక్రమాలు కీలకమైనవి. ప్రతి కుటుంబం తమ పిల్లలను కేంద్రాలకు తీసుకువచ్చి చుక్కలు వేయించాలి" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించారు. అంగన్వాడీ కార్యకర్తలు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సమన్వయంతో పని చేసి కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ చిన్నారులను గుర్తించి, ఎవ్వరూ మిస్ కాకుండా చుక్కలు వేయించేలా ప్రత్యేక చర్యలు చేపట్టారు. మొత్తంగా కదిరి పట్టణంలో పల్స్ పోలియో ఆదివారం కార్యక్రమం ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్యకర్తల సమిష్టి కృషితో విజయవంతంగా పూర్తయ్యింది. ప్రజారోగ్య పరిరక్షణకు కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని స్థానికులు ప్రశంసలు వ్యక్తం చేశారు.

